# జమాఅత్ ఎన్నికల నిబంధనలు

ముద్రణ

నజారత్ ఉల్యా

సదర్ అన్జుమన్ అహ్మదియ్యా ఖాదియాన్

2019

Qawaid Jama'ati Intikhabaat
(Urdu)
(Jama'at Ennikala Nibandhanalu)
(Telugu)

Published by:
Nazarat Ulia
Sadr Anjuman Ahmadiyya
Qadian - 143516, Dist - Gurdaspur
Punjab

# జమాఅత్ ఎన్నికల నిబంధనలు


**ప్రచురణ**

నజారత్ ఉల్యా సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

2019

Qawaid Jama'ati Intikhabaat
(Urdu)

(Jama'at Ennikala Nibandhanalu)
(Telugu)

By
(Nazarat Ulía Sadr Anjuman Ahmadiyya Qadian)

Telugu Translation
Hafiz Syed Rasool Niyaz

1st Edition : 2016 (Copies: 500)
2nd Edition : 2019

Copies : 500

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

Published by : Nazarat Ulía ,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

# తొలి పలుకులు

ప్రస్తుత పదవిదారుల కాలము 31 మార్చి 2019తో ముగించుచున్న విషయము సభ్యులకు తెలిసినదే. కనుక 31 మార్చి కంటే ముందే చందాల వసూలు మొ॥ లెక్కలు పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించి పంపవలెను. తద్వారా ఏప్రిల్ నెలలో ఆమోదించు కార్యక్రమము కొనసాగును. దాని ప్రకారము క్రొత్తగా ఎన్నికైన పదవిదారులు బాధ్యతలు స్వీకరించు కార్యము పూర్తి కావచ్చును. ఈ ఎన్నికల వ్యవధి కాలము ఏప్రిల్ 2019 నుండి మార్చి 2022 వరకుండును.

*నాజిర్ ఆలా ఖాదియాన్*

# స్థానిక (లోకల్) సంస్థలు నియమ నిబంధనలు

ముగ్గురు లేదా అంత కంటే ఎక్కువ చందాదారులు యున్న చోట అధికారికంగా జమాఅత్ వ్యవస్థ ఏర్పడడం అనివార్యము.

జనాభా పది మంది కంటే తక్కువ యున్నను సదర్ జమాఅత్, ఆర్థిక కార్యదర్శిని నియమించడం తప్పనిసరి. అనంతరం జమాఅత్ సంఖ్యను బట్టి ఇతర కార్యదర్శులను నియమించవలెను.

ఈ పదవిదారులు ఎంపిక ద్వారా నియమించబడవలెను. కాని జనాభా తక్కువ యున్న చోట సదర్ జమాఅత్, ఆర్థిక కార్యదర్శిని నియమించుటకు సిఫారసు చేయవచ్చును.

## పదవిదారుల ఎన్నికల గూర్చి సదర్ అన్జుమన్ అహ్మదియ్యా నిబంధనలు:

స్థానిక జమాఅత్‌ల గురించి సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ నియమ నిబంధనలు క్రింద పొందుపర్చబడినవి.

**నిబంధన నెం.(290):-** అహ్మదియ్య జమాఅత్ నియమముల ప్రకారము కొందరు అహ్మదీయులు యున్న చోట

నాజిర్ ఆలా అనుమతితో ఒక స్థానిక (లోకల్) సంస్థ ఏర్పాటు చేయవచ్చును.

**నిబంధన నెం.(291):-** జమాఅత్ పనులను కొనసాగించుటకు వివిధ ప్రాంతములలో స్థాపించబడిన స్థానిక సంస్థలు సదర్ అన్జుమన్ అహ్మదియ్య, నాజిరాన్, శాఖాధిపతుల పర్యవేక్షణ, సూచనల ప్రకారము పని చేయును. ఇటువంటి సంస్థలకు సదర్ అన్జుమన్ అహ్మదియ్య తరపున సదర్ అన్జుమన్ అహ్మదియ్య శాఖలుగా గుర్తించుటకు వాటికి సదర్ అన్జుమన్ అహ్మదియ్య తరపున ఒక ధృవీకరణ పత్రం (సర్టిఫికేట్) జారీ చేయబడును.

**నిబంధన నెం.(292):-** స్థానిక జమాఅత్ జనాభా వివరములు అనగా పురుషులు, స్త్రీలు, పిల్లల పేర్లు, వివరాలతో సహా ఒక రిజిస్టరులో నమోదు చేయవలెను.

(నజారత్ ఉల్యా తరపున పంపబడిన జనాభా పత్రమును పూరించి స్థానిక జమాఅత్‌లో భద్రపరచి ఒక నకలును నజారత్ ఉల్యాకు పంపవలెను)

**నిబంధన నెం.(293):-** జమాఅత్ వ్యవస్థ లేదా అమీర్ కర్తవ్యములకు సంబంధించిన విషయములలో స్థానిక జమాఅత్ సభ్యులు స్థానిక అమీర్/సదర్ విధేయత తప్పక వహించవలెను.

**నిబంధన నెం.(296):-** ఒకటి లేదా ఒకటి కంటే ఎక్కువ

స్థానములను కలిపి ఒక ప్రాంతము లేదా జిల్లా లేదా ప్రాంతీయ లేదా జాతీయ వ్యవస్థను ఏర్పాటు చేయుటలో అభ్యంతరమేమి లేదు. ఇటువంటి స్థితిలో ప్రతి వ్యవస్థ తన కంటే పై స్థాయి వ్యవస్థకు కట్టుబడి యుండును. ఈ వ్యవస్థలన్నియు కేంద్ర వ్యవస్థకు కట్టుబడి యుండును.

**నిబంధన నెం.(299):-** ప్రతి స్థానిక సంస్థ తన పనికి సంబంధించిన వివిధ శాఖల కార్యనిర్వహణ గురించి కేంద్రములోని సంబంధిత శాఖలకు వార్షిక నివేదిక తప్పక పంపవలెను. ఇంతే కాక సం॥ పొడవునా కోరినప్పుడల్లా నివేదిక పంపవలెను. నజారత్ ఉల్యా తరపున నెలవారి నివేదిక పత్రము గలదు. దానిని క్రమం తప్పకుండా పంపవలెను.

**నిబంధన నెం.(300):-** ప్రతి స్థానిక సంస్థ తమ ప్రాంతములో ఒక మస్జిద్, ఒక గ్రంథాలయము ఏర్పాటు చేయునని ఆశించబడును. మస్జిద్ లేనిచో సామూహిక నమాజ్, జుమా నమాజ్, సమావేశములకు మొదలగు వాటికి జమాఅత్ సభ్యులు హాజరయ్యేటట్లు ఒక స్థలమును ఏర్పాటు చేయుట స్థానిక జమాఅత్ కర్తవ్యము.

**నిబంధన నెం.(303):-** కేంద్రము నుండి ఎవరేని నాజిర్ పర్యటించినప్పుడు ఖలీఫతుల్ మసీహ్ దూత స్థాయిలో తగిన విధముగా గౌరవించుచు అనివార్య ఏర్పాట్లు చేయవలెను.

## ఎన్నికలు

**నిబంధన నెం.(304):–** సదర్ అన్జుమన్ అహ్మదియ్య వివిధ శాఖల ఉద్దేశములు, లక్ష్యముల కొరకు స్థానికంగా పదవిదారులను ఎంపిక చేయుట ప్రతి స్థానిక సంస్థ కర్తవ్యము. ఈ పదవిదారులు కేంద్ర శాఖల సూచనల మేరకు తమ తమ శాఖలో సంబంధిత సదర్ లేదా అమీర్ ఆధ్వర్యములో పని చేయును. అనివార్య వివరములను మొత్తం భద్రపరచును. ఈ పదవిదారులు స్థానిక సంస్థ సమావేశములలో ఎంపిక అగుదురు. పనిని బట్టి ఒకటి కంటే ఎక్కువ పదవులు ఒక వ్యక్తికి అప్పగించడంలో అభ్యంతరమేమి లేదు. (విధిలేని పరిస్థితిలో మాత్రమే ఈ పద్ధతిని అనుసరించవచ్చును)

**నిబంధన నెం.(306):–** స్థానిక సంస్థ తమ కార్యములో సౌలభ్యము కొరకు తమ పరిధిలో ఒక కార్యవర్గ సమితిని ఏర్పాటు చేసుకొనును. ఇందులోని సభ్యులందరు స్థానిక పదవిదారులుందురు. ఈ సమితి "**మజ్లిసె ఆమిల**" (కార్యవర్గ సమితి) అనబడును. ఈ సమితికి నాయకుడు స్థానిక అమీర్ లేదా సదర్ యుందురు.

**నిబంధన నెం.(307):–** స్థానిక సమితి కార్యవర్గ సమావేశము లో ఈ క్రింది వ్యక్తులు సభ్యులగుదురు.

అమీర్/సదర్, నాయిబ్ అమీర్/ ఉపాధ్యక్షులు, జనరల్

కార్యదర్శి, ఇస్లాహ్ వ ఇర్షాద్ కార్యదర్శి, ఇస్లాహ్ వ ఇర్షాద్ అదనపు కార్యదర్శి (క్రొత్త అహ్మదీయుల శిక్షణ), ఇస్లాహ్ వ ఇర్షాద్ అదనపు కార్యదర్శి (తాలీముల్ ఖుర్ఆన్ మరియు వఖ్ఫె ఆర్జి), దావతె ఇలల్లాహ్ కార్యదర్శి, విద్యా కార్యదర్శి, ఉమూరె ఆమ్మ కార్యదర్శి, ఉమూరె ఖార్జ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, వసాయా కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, ఆర్థిక ఉపకార్యదర్శి, ప్రచురణ కార్యదర్శి, ప్రచురణ అదనపు కార్యదర్శి (శ్రవణ,దర్శన), వ్యవసాయ కార్యదర్శి, పారిశ్రామిక మరియు వ్యాపార కార్యదర్శి, అతిథ్య కార్యదర్శి, ఆస్థి పాస్తుల కార్యదర్శి, ఇమాముస్సలాత్, ఖాజీ, ఆడీటర్, అమీన్, ముహాసిబ్, తహ్రీకె జదీద్ కార్యదర్శి, వఖ్ఫె జదీద్ కార్యదర్శి, వఖ్ఫె జదీద్ అదనపు కార్యదర్శి (క్రొత్త అహ్మదీయులు), వఖ్ఫె నౌ కార్యదర్శి, వివాహ సంబంధముల కార్యదర్శి, జయీమ్/జయీమె ఆలా అన్సారుల్లాహ్, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, స్థానిక జమాఅత్ మురబ్బి.

**సూచన: (1)** స్థానిక సంస్థలో ఉపశాఖల జు'అమా లేదా జు'అమా ఆలా అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య ఖాయిద్లు ఒకరి కంటే ఎక్కువ యున్నచో సంబంధిత ఉపశాఖల సదర్ ఒక దూతను స్థానిక కార్యవర్గ సమావేశము కొరకు నియమించును.

**సూచన: (2)** స్థానిక సంస్థలో ఒకరి కంటే ఎక్కువ మురబ్బీలు యున్నచో నాజిర్ ఆలా కార్యవర్గ సమావేశము కొరకు

ఒకరిని ప్రతినిధిగా నియమింతురు.

**సూచన: (3)** ఏదేని విషయములో సలహా సేకరించుటకు కార్యవర్గ సమావేశములో ఒకరిని పిలిచే అధికారము అమీర్ లేదా సదర్‌కు గలదు. కాని ఆ వ్యక్తికి ఓటు హక్కు యుండదు.

**సూచన: (4)** వసాయా కార్యదర్శిగా వసియ్యత్ చేసిన వ్యక్తి మాత్రమే యుండుట అనివార్యము.

**సూచన: (5)** ప్రతి విడత ఆరంభములోనే జిల్లా అమీర్లు, స్థానిక అమీర్లు, సదర్లకు ఉపాధ్యక్షులను తప్పక నియమించవలెను. తద్వారా జమాఅత్ పనులు మరింత మెరుగ్గా సాగవచ్చును. కనీసం ఒక ఉపాధ్యక్షున్ని లేదా అవసరము కొద్ది ఇద్దరిని కూడ నియమించు కోవచ్చును.(ఉత్తరము ద్వారా WTT-3497/30-08-18)

**నిబంధన నెం.(308):-** అమీర్ల, ఇతర పదవిదారుల ఎన్నిక ప్రతి మూడు సం॥లకు జరుగును. ఈ ఎన్నిక లేదా నియామకం మిగిలిన వ్యవధి వరకు కొనసాగును.

**నిబంధన నెం.(308-A):-** సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆదేశము ప్రకారము: “ఇక ముందు సదర్లు, స్థానిక అమీర్లు వరుసగా రెండు మార్ల కంటే ఎక్కువ ఎన్నిక కాలేరు. కాని ఈ నిబంధన ఇతర పదవిదారులు, జిల్లా అమీర్లకు వర్తించదు.”

“కనీసం ఒక టర్మ్ తర్వాత మరల పేరు సూచించవచ్చును”

కనుక 2013 నుండి వరుసగా సదర్ లేదా స్థానిక అమీర్‌గా సేవలందించుచున్న సదర్లు, స్థానిక అమీర్ల పేర్లు 2019 ఎన్నికలలో సూచించరాదు.

**నిబంధన నెం.(309):–** జమాఅత్ ప్రయోజనముల దృష్ట్యా కాల వ్యవధి మధ్యలో స్థానిక అమీర్ లేదా ప్రాంతీయ అమీర్ లేదా జిల్లా అమీర్ లేదా రీజ్నల్ అమీర్ లేదా రాష్ట్ర అమీర్ లేదా జాతీయ అమీర్‌ను కారణము తెలుపకుండానే తన పదవి నుండి తప్పించవచ్చును. ఇందుకు ఖలీఫతుల్ మసీహ్ అనుమతి పొందుట అనివార్యము. కాని స్థానిక జమాఅత్ సభ్యులు తమ సలహాలు మొదలగు వాటిలో అతన్ని తొలగించు ప్రశ్న లేవనెత్తుటకు అనుమతి లేదు.

**నిబంధన నెం.(310):–** సదర్ అన్జుమన్ అహ్మదియ్య నాజిర్, నాయిబ్ నాజిర్, శాఖాధికారులు అటులనే తహ్రీకె జదీద్ వుకలా, నాయిబ్ వుకలా, శాఖాధికారులు, వఖ్ఫె జదీద్ నాజిమ్, నాయిబ్ నాజిమ్ ఎటువంటి స్థానిక పదవికి ఎన్నిక కాజాలరు. ఇదే విధముగా ఖాజి కూడ మరో పదవి కొరకు ఎన్నిక కాజాలరు.

**నిబంధన నెం.(311):– (అ)** స్థానిక సదర్, కార్యదర్శుల ఎంపిక స్థానిక చందాదారుల అధిక సభ్యుల ఓటుతో అగును.

**(ఆ)** కోరమ్ మొత్తం ఓటర్ల అర్థ భాగమగును. సమాచారము ఇచ్చిన తరువాత కూడ మొదటి సమావేశములో కోరమ్ పూర్తి

కానిచో రెండవ సమావేశములో మూడవ వంతు కోరమనబడును.

**నిబంధన నెం.(313):-** కోరమ్ నిర్ణయించుటకు మొత్తం చందాదారుల నుండి స్త్రీలు, విద్యార్థుల సంఖ్యను తీసివేసిన తరువాత మిగిలిన చందాదారులు అనగా బకాయాదారులను కలుపుకొని పూర్తి సంఖ్య అనబడును.

**నిబంధన నెం.(314):-** నియమముల ప్రకారము ఎన్నికలలో పాల్గొనే వ్యక్తికి అమీర్ ఎన్నికల సందర్భమున అధికారికంగా 15 రోజుల ముందు ఫలానా తేదీన అమీర్ ఎన్నికలు జరుగును, ఫలానా సమయము, ఫలానా స్థలమని వ్రాతపూర్వక సూచన పంపవలెను. ఆ సూచనపై ప్రతి సభ్యునితో సమాచారము అందినట్లు సంతకం చేయించవలెను. ఎన్నికల సమావేశములో ఒక సభ్యుడు సరియైన కారణము లేనిదే, ముందస్తు సమాచారము ఇవ్వకుండా హాజరు కానిచో ఇది శిక్షకు గురయ్యే అపరాధమగును. కనుక ఎవరేని సభ్యుడు వ్రాతపూర్వక సమాచారము అందిన తరువాత సరియైన కారణము లేనిదే హాజరు కాని పక్షంలో ఆ నివేదిక నజారత్ ఉల్యాకు పంపవలెను.

**నిబంధన నెం.(317):-** ప్రతి పదవి ప్రాముఖ్యత, బాధ్యతలను బట్టి తగిన వ్యక్తిని దానికి ఎన్నుకోవలెను. ఓటు వినియోగించే సమయమున అర్హతకు ప్రాధాన్యత ఇవ్వవలెను. కేవలము నామమాత్రముగా సమయము కేటాయించలేని లేదా

సోమరిని, లేదా అవిధేయున్ని లేదా అనర్హున్ని లేదా ఏదో ఒక రకంగా చెడు ఉదాహరణ గల వ్యక్తిని ఎన్నుకోకూడదు.

**నిబంధన నెం.(318):-** పని భారం వలన జమాఅత్ పనులలో అంతరాయం, లోపము కలుగకుండా యుండుటకు తప్పని సరి పరిస్థితి లేనిచో ఎన్నికల సమయమున ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ పదవి ఇవ్వకూడదు. తద్వారా అధికాధికముగా మిత్రులు శిక్షణ పొందగలరు.

**నిబంధన నెం.(319):-** ఈ క్రింది పదవిదారుల పట్టిక ఆమోదము కొరకు నజారత్ ఉల్యాకు అందవలెను. అమీర్/సదర్, నాయిబ్ అమీర్/ ఉపాధ్యక్షులు, జనరల్ కార్యదర్శి, ఇస్లాహ్ వ ఇర్షాద్ కార్యదర్శి, ఇస్లాహ్ వ ఇర్షాద్ అదనపు కార్యదర్శి (క్రొత్త అహ్మదీయుల శిక్షణ), ఇస్లాహ్ వ ఇర్షాద్ అదనపు కార్యదర్శి (తాలీముల్ ఖుర్ఆన్ మరియు వఖ్ఫె ఆర్జి), దావతె ఇలల్లాహ్ కార్యదర్శి, విద్యా కార్యదర్శి, ఉమూరె ఆమ్మ కార్యదర్శి, ఉమూరె ఖార్జ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, వసాయా కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, ఆర్థిక ఉపకార్యదర్శి, ప్రచురణ కార్యదర్శి, ప్రచురణ అదనపు కార్యదర్శి (శ్రవణ, దర్శన), వ్యవసాయ కార్యదర్శి, పారిశ్రామిక మరియు వ్యాపార కార్యదర్శి, అతిథ్య కార్యదర్శి, ఆస్థి పాస్తుల కార్యదర్శి, వివాహ సంబంధముల కార్యదర్శి, ఇమాముస్సలాత్, ఆడీటర్, అమీన్, ముహాసిబ్.

**సూచన:** (1) హజ్రత్ ఖలీఫతుల్ మసీహి(రాబె రహిమ హుల్లాహు తఆలా వివాహ సంబంధముల కార్యదర్శిని ఎన్నుకునే పద్ధతిని రద్దు చేసి ఈ పనికి తగిన వ్యక్తుల పేర్లు సూచించి కేంద్రము నుండి ఆమోదము పొందు అధికారము గౌ॥ అమీర్లకు ఇచ్చిరి.

**సూచన:** (2) ఈ క్రింది పదవిదారుల ఆమోదము సంబంధిత సంస్థల నుండి పొందవలెను. ఖాజీ, తహ్రీకె జదీద్ కార్యదర్శి, వఖ్ఫె జదీద్ కార్యదర్శి, వఖ్ఫె జదీద్ అదనపు కార్యదర్శి (క్రొత్త అహ్మదీయులు), వఖ్ఫె నౌ కార్యదర్శి, మజ్లిస్ అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్యా పదవిదారులు.

**నిబంధన నెం.(321):-** ముహ్సిలీన్‌ల గురించి స్థానిక కార్యవర్గ సమావేశ ఆమోదము సరిపోవును. కాని వారి గురించి నజారత్ బైతుల్ మాల్ (ఆమద్) నకు సమాచారము అందవలెను. తద్వారా అనైతిక నియామకం జరిగినచో సవరించవచ్చును.

**నిబంధన నెం.(323):-** 40 లేదా 40 కంటే ఎక్కువ చందాదారులు యున్న ప్రతి స్థానిక జమాఅత్ తమ స్థానిక సభ్యుల వివాదములను పరిష్కరించుటకు ఒక ఖాజీని నియమించుట తప్పనిసరి. అమీర్ లేదా సదర్ లేదా మరో పదవిదారుడు ఖాజీ విధులను నిర్వర్తించే అవకాశము లేదు.

**సూచన నం.1:** అవసరాన్ని బట్టి ఒకరి కంటే ఎక్కువ ఖాజీలను నియమించవచ్చును.

**సూచన నం. 2:** భారత దేశ జమాఅత్‌ల కొరకు ఖాజీలను నియమించుటకు ఒక కమిటీని సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నియమించిరి. ఇది ఖాజీల నామములను సూచించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఆమోదము పొందును.

**సూచన నం. 3:** అవసరమున్నచో ఒకరి కంటే ఎక్కువ వ్యక్తులను ఇమాముస్సలాత్‌గా నియమించుకోవచ్చును.

**నిబంధన నెం. (324):–** ఎవరేని అమీర్ లేదా ఇతర స్థానిక పదవిదారుని ఎంపిక గురించి ఒకరి పక్షమున ప్రచారము చేసినట్లు ఫిర్యాదు అంది, అది రుజువైనచో ఆ ఎంపిక రద్దు చేయబడును. ప్రచారము చేసిన వారితో కఠినముగా ప్రశ్నించబడును. మరోసారి ఎన్నికల సమయమున సమావేశములో వారు అనుమతించబడరు.

**నిబంధన నెం. (325):–** ఒక జమాఅత్ సభ్యుల లేదా ఎవరేని వ్యక్తి పక్షమున లేదా వ్యతిరేకంగా ఓటు వేయుటకు ఏదేని పద్ధతిలో ప్రయత్నించుట ప్రచారములో పరిగణించబడును. సభాధ్యక్షుల అనుమతితో ఎన్నికల సమావేశములో సూచించబడిన వ్యక్తుల గూర్చి తగిన పదములలో సంక్షిప్తముగా ప్రసంగించ వచ్చును. కాని ఎవరికి వ్యతిరేకంగా ప్రసంగించుటకు అనుమతి లేదు.

**నిబంధన నం. (326):–** ఎన్నికల సమయమున గుర్తుంచు కోవలసిన మరో విషయమేమనగా ఎవరు తన పేరును స్వయముగా సూచించలేరు, తనకు తాను ఓటు వేసుకోలేడు. ఎవరైనా తనకు తాను ఓటు వేసుకున్నారని లేదా తన పేరును సూచించినారని రుజువైనచో అతడు ఆ పదవికి అనర్హుడగును. ఆ సమయమున అతని వద్ద ఇతర పదవి యున్నను దాని నుండి కూడ తొలగించబడును.

**నిబంధన నం. (327):–** తన వయసు పరంగా మజ్లిస్ అన్సారుల్లాహ్ లేదా మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య సభ్యత్వము లేని వ్యక్తిని ఎటువంటి పదవికి నియమించరాదు.

**నిబంధన నం. (328):–** ఉపస్థితులైన సభ్యులందరు ఎన్నికల్లో ఓటును వినియోగించుట అనివార్యము. ఓటు వేయకుండా కూర్చొనుటకు అనుమతి లేదు.

**నిబంధన నం. (329):–** ఈ క్రింది వ్యక్తులకు ఎన్నికలలో పాల్గొనే అనుమతి లేదు.

**(అ)** నిబంధన నం. 341 ప్రకారము కేంద్ర అనుమతి లేనిదే బకాయా యుండి చెల్లించని వ్యక్తి.

**(ఆ)** స్త్రీలు

**(ఇ)** 18 సం॥ల కంటే తక్కువ వయస్కులు.

**(ఈ)** సంస్థ తరపున శిక్ష అనుభవించుచున్న వారు.

**(ఉ)** తమ కేంద్ర చందాను స్థానిక జమాఅత్ వ్యవస్థను విడిచి నేరుగా కేంద్రమునకు పంపుటకు పట్టుబడుచున్న వ్యక్తులు.

**(ఊ)** తమ తల్లిదండ్రుల లేదా తమ పోషకుల ఆదాయముపై ఆధారపడియున్న 18 సం॥లు పూర్తి చేసుకున్న విద్యార్థులు.

**నిబంధన నం. (330):-** ఈ క్రింది వ్యక్తులను పదవికి ఎన్నుకోరాదు.

**(అ)** నిబంధన 329 ప్రకారము ఓటు హక్కు లేని వ్యక్తులు.

**(ఆ)** అనివార్య చందా బకాయా చెల్లించుటకు గడువు పొందనివారు.

**(ఇ)** వసియ్యత్ నిబంధన 72 ప్రకారము సదర్ అన్జుమన్ అహ్మదియ్య ద్వారా వసియ్యత్ రద్దు చేయబడిన వ్యక్తి.

**(ఈ)** జమాఅత్ చందా నగదును వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్న వ్యక్తి.

**సూచన:** ఆర్థిక అవకతవకల వలన రెండవ సారి పదవి నుండి తొలగించబడిన వ్యక్తి భవిష్యత్తులో మరెప్పుడునా పదవి పొందుటకు అర్హుడు కాడు.

**నిబంధన నం. (341):-** చందా ఆమ్, చందా ఆమద్ ఆరు నెలల కంటే ఎక్కువ, చందా జల్సా సాలానా ఒక సం॥ కంటే ఎక్కువ బకాయా యుండకుండా తమ చందాను క్రమం తప్పకుండా చెల్లించేవారే చందాదారులు.

**నిబంధన నం. (341–A):–** మజ్లిస్ అన్సారుల్లాహ్ లేదా మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఉపశాఖలలో చందా బకాయాదారునిగా వున్న వ్యక్తి ఆయా ఉపశాఖలలో పదవి పొందుటకు అనర్హుడు. ఇలాగే జమాఅత్‌లో కూడ పదవి పొందుటకు అనర్హుడగును.

(ఉత్తరము ద్వారా WTT-2591/02-03-2016)

కనుక భారత దేశ జమాఅత్‌లలో ఏప్రిల్ 2019లో జరుగబోయే సమస్త ఎన్నికలలో జమాఅత్ అనివార్య చందాలు, వార్షిక జల్సాతో పాటు ఉపశాఖలు (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య)లో మజ్లిస్ చందా 9 నెలల కంటే ఎక్కువ ఇలాగే తమ ఉపశాఖల ఇజ్తిమా చందా ఒక సంవత్సరం కంటే ఎక్కువ బాకాయా వున్న వ్యక్తి జమాఅత్ పదవి పొందుటకు అనర్హుడగును. సమస్త జమాఅత్ అమీర్లు, సదర్లు ఈ విషయమును దృష్టియందుంచుకొని ఆర్థిక కార్యదర్శితో వోటర్ పట్టికలు సిద్ధము చేయించగలరు.

**నిబంధన నం. (342):–** ఎవరేని బకాయాదారుడు తన బకాయా చెల్లించుట గురించి సంబంధిత శాఖ నుండి గడువు పొందినచో ఆ గడువు ముగిసే వరకు అతనికి ఈ నిబంధనలో సడలింపు లభించును.

**నిబంధన నం. (344):–** అనివార్య చందాల బకాయా దారులు మాఫీ పొందిన తరువాత క్రమం తప్పకుండా ఐదు

సం॥ల వరకు చందా చెల్లించిన వారే పదవికి ఎన్నుకోబడ వచ్చును లేదా నియమించవచ్చును.

**నిబంధన నం. (345):-** నిర్ణీత శాతం కంటే తక్కువ చందా చెల్లించుటకు అనుమతి పొందిన వ్యక్తులు ఓటు వినియోగించుకోగలరు. కాని పదవులపై వారిని నియమించుటకు కేంద్రము నుండి అనుమతి పొందవలెను.

## పదవిదారుల ఆమోదము

**నిబంధన నం. (346):-** కేంద్రము నుండి నియమించ బడిన స్థానిక పదవిదారులను తొలగించు విషయము కేంద్రమునకు సంబంధించిన విషయము. కాని అమీర్ వారిని తొలగించుటకు సిఫారసు చేయవచ్చును. కేంద్ర తీర్పు వచ్చే వరకు ఒక పదవిదారున్ని విధుల నుంచి దూరముంచే అధికారము అమీర్‌కు గలదు.

**నిబంధన నం. (347):-** స్థానిక జమాఅత్ ఎంపిక, స్థానిక అమీర్ సలహాతో నాజిర్ ఆలా స్థానిక పదవిదారులను నియమించును. ఎన్నికలను రద్దు చేయు లేదా ఒక పదవిదారున్ని కారణము చెప్పకుండానే తప్పించు, క్రొత్తగా ఎన్నికలు నిర్వహించుటకు సూచించు అధికారము నాజిర్ ఆలాకు గలదు. ప్రత్యేక పరిస్థితులలో స్థానిక పదవిదారులను నేరుగా నియమించ వచ్చును.

***అనివార్య సూచన*** : సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ కేంద్రము ఖాదియాన్‌లో ఒక "కేంద్ర ఎన్నికల కమిటీ"ని నియమించిరి. నాజిర్ ఆలా దీనికి అధ్యక్షులు. సదర్, కార్యదర్శుల ఎన్నిక ఈ కమిటి ద్వారా ఆమోదించబడును.

**నిబంధన నం. (350):-** ఏదేని ఒక చోట తప్పని సరి పరిస్థితిలో ఒక బకాయాదారున్ని పదవిపై నియమించ వలసి వచ్చినచో క్రమం తప్పకుండా తగిన విడతల వారీగా (కిస్తులలో) తన బకాయా చెల్లించునని వ్రాతపూర్వక వాగ్దానము తీసుకోవలెను. ఈ చెల్లించు ఆమోదము స్థానిక అమీర్ లేదా సదర్ లేదా సంబంధిత సంస్థ నుండి పొందుట అనివార్యమగును. కాని ఒక బకాయాదారుడు (వసియ్యత్ చేసిన వ్యక్తి బకాయా మాఫీ కాదు) తన బకాయా మొత్తం చెల్లించలేని పరిస్థితిలో తన కారణాలను ఇదే క్రమంలో వివరంగా వ్రాసి ఖలీఫతుల్ మసీహ్‌తో మాఫీ పొందవలెను.

**నిబంధన నం. (354):-** క్రొత్తగా ఎన్నుకోబడిన పదవిదారుల పట్టికలు, వారి పూర్తి చిరునామాలతో నజారత్ ఉల్యా కార్యాలయమునకు పంపుట తప్పనిసరి. కాని క్రొత్త పదవిదారుల ఆమోద సమాచారము అందనంత వరకు గత పదవిదారులే పని చేయుచుందురు.

## అనుబంధ విషయములు:

**నిబంధన నం. (355):–** క్రొత్త పదవిదారుల ఆమోదము రాగానే గత పదవిదారులు వెంటనే శాఖల చార్జి పూర్తి వివరాలు, మొత్తం రికార్డులతో సహా క్రొత్త పదవిదారులకు అప్పగించుట అనివార్యము. క్రొత్త పదవిదారులు బాధ్యతలు స్వీకరించిన రెండు వారముల లోపల గత పదవిదారులతో గత సం॥ నివేదికలు తీసుకొని సంబంధిత కేంద్ర కార్యాలయమునకు పంపవలెను. లేనిచో తరువాత ఇది వారి బాధ్యతగా పరిగణించబడును.

**నిబంధన నం. (363):–** జమాఅత్‌లలో ఉత్తర ప్రత్యుత్తరము కార్యదర్శుల పేరున జరపవచ్చును. ఇటుల జరిగినచో అమీర్/సదర్‌కు కూడ దాని నకలు పంపవలెను.

**నిబంధన నం. (364):–** స్థానిక అమీర్/సదర్ తన జమాఅత్ ను వీడి బయటికి వెళ్లేముందు ముందస్తుగా నాజిర్ ఆలా నుండి అనుమతి పొంది తన బదులు ఒకరిని నియమించ వలెను.

## ఇంచార్జి నియామకం గురించి అనివార్య సూచన:

భారత దేశములోని జమాఅతులలో జిల్లా అమీర్, స్థానిక అమీర్, సదర్ల ఇంచార్జు నియామకం గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూచలను వెల్లడించిరి.

**1)** స్థానిక అమీర్ లేదా జిల్లా అమీర్ "దేశము లోపలే" ఒక వారము కొరకు సెలవుపై వెళ్ళుటకు వినతి పత్రము ఇచ్చినచో నాజిర్ ఆలా ఖాదియాన్ గారు వారికి బదులు ఇంచార్జిని నియమించవచ్చును. కాని ఒక వారము కంటే ఎక్కువ కాలము కొరకు దేశము లోపలే సెలవుపై వెళ్ళవలసి వున్నను వర్తమాన ఖలీఫాతోనే ఆమోదము పొందవలయును. ఇరువురు (స్థానిక అమీర్ లేదా జిల్లా అమీర్) విదేశీ ప్రయాణము వలన సెలవుపై వెళ్ళుచున్నచో గత పద్ధతి ప్రకారమే ఇంచార్జి కొరకు వర్తమాన ఖలీఫాతో ఆమోదము పొందవలయును

**2)** "సదర్ జమాఅత్" దేశము లోపల లేదా విదేశి ప్రయాణము లో సెలవుపై వెళ్లుచున్నచో ఇంచార్జి ఆమోదము నాజిర్ ఆలా ఖాదియాన్ ఇచ్చెదరు. ఇందుకు సంబంధిత సదర్ జమాఅత్ కార్యవర్గములోని అనుభవజ్ఞులైన కార్యదర్శుల పేర్లు నాజిర్ ఆలా గారికి పంపవలెను.

**సూచన:** ఉత్తర భారత జమాఅత్‌ల కొరకు నాజిర్ ఆలా గారు, దక్షిణ భారత జమాఅత్ల కొరకు అడీష్నల్ నాజిర్ ఆలా దక్షిణ బారత్ చర్యలు చేపడుతారు.

(ఉత్తరము ద్వారా WTT-3714/21-04-2016)

✪ ✪ ✪

# అమారత్ (అధ్యక్ష) వ్యవస్థ

భారత దేశ జమాఅత్‌లలో అమారత్ (అధ్యక్ష) వ్యవస్థను స్థాపించుటకు సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది విధముగా ఆదేశించిరి.

"ఇక ముందు 40 మంది బదులు 50 మంది చందాదారుల సంఖ్య యున్న చోట అమారత్ ఎన్నికల ప్రామాణికమగును. కాని మిగతా షరతులు అనగా వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు మొదలగు సరియైన సంఖ్యలో యుండుట కూడ అనివార్యము. ఇందుకు ఆమోదము ఖలీఫతుల్ మసీహ్‌తో తీసుకోవలెను."

(ఉత్తరము:QND-0314/06.02.2008)

ఈ ఆదేశము మేరకు కొన్ని జమాఅత్‌ల వివరములు, నివేదిక సమర్పించిన సమయమున హుజూరె అన్వర్ మరి కొన్ని జమాఅత్‌లలో అమారత్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు ఆమోదము తెలిపిరి. ఫలితముగా క్రీ॥శ॥ 2010 సం॥లో ఆయా జమాఅత్‌లలో అమారత్ ఎన్నికలు నిర్వహించబడెను.

☼☼☼

# ఎన్నికల సమావేశము ద్వారా అమారత్ ఎన్నిక జరుగును

**నిబంధన నం. (331):-** అమీర్, కార్యదర్శులు, ముహాసిబ్, ఆడీటర్ ఎన్నిక పరోక్షముగా జరగదు. ఒక ఎన్నికల సమితిలో ఎన్నుకోబడుదురు. ఆ ఎన్నికల సమితి సభ్యులను చందాదారులు నిబంధనలకు లోబడి ఎన్నుకొందురు.

☼ చందాదారుల సంఖ్య 50 నుండి 100 వరకున్నచో ఎన్నికల సమితి సభ్యుల సంఖ్య 11 యుండును. ప్రతి 25 మందికి ఒక సభ్యుడు యుండును. అనగా చందాదారుల సంఖ్య 200 యున్నచో 15 మంది సభ్యులు ఎన్నికల సమితి కొరకు ఎన్నుకోబడుదురు. ఈ సభ్యులందరు 60 సం॥ లోపు వారుందురు.

☼ బైఅత్ చేసి పది స॥లు దాటి, 60 సం॥లు దాటిన చందాదారుల సంఖ్య 60 సం॥ల లోపు వయసు గల సభ్యులకు సరిసమానంగా యున్నచో ఎన్నికలు నిర్వహించకుండానే ఎన్నికల సమితి సభ్యులగుదురు. ఎక్కువ యున్నచో 60 సం॥ల లోపు వయసు గల సభ్యులకు సరిసమానంగా సభ్యులను ఎన్నుకోబడును.

అనగా చందాదారుల సంఖ్య ప్రకారము 60 సం॥ల వయసు కంటే తక్కువ యున్న సభ్యులు 15 మంది అయినచో 60 సం॥ల వయసు దాటిన చందాదారులు 20 లేదా 25 యున్నను వారిలో కూడ 15 మంది సభ్యులు మాత్రమే ఎన్నుకోబడుదురు. ఈ ఎన్నికల్లో చందాదారులందరు పాల్గొనెదరు. అనగా 60 సం॥ల కంటే దిగువ యున్నవారి, 60 సం॥ల కంటే ఎగువ యున్న వారందరి పేర్లు విడి విడిగా సూచించబడును. కాని ఎన్నికలలో ఓటు వేసే సమయమున హాజరైన సభ్యులందరు సమావేశములో భాగస్వాములగుదురు.

**సూచన నం 1:**

ఓటు వేయుటకు, పదవిదారునిగా ఎన్నికయ్యేందుకు అర్హులైన చందాదారులకు సదారత్ ఎన్నికల నిబంధనలే వర్తించును. అవి ఇంతకు ముందు ప్రస్తావించబడినవి.

(అనగా నిబంధన నం: 329, నిబంధన నం: 330, నిబంధన నం: 341 నుండి 345 వరకు)

**సూచన నం 2:**

స్థానిక అమీర్ల జమాఅతులలో యున్న స్థానిక ప్రాంతముల (హల్ఖ) ఎన్నికలు నజారత్ ఉల్యా పర్యవేక్షణలో నిర్వహించబడును. ఆయా ప్రాంతముల (హల్ఖ) సదర్, కార్యవర్గ సభ్యుల ఆమోదము నాజిర్ ఆలా ఖాదియాన్ ద్వారా తెలుపబడును.

**నిబంధన నం. (333):–**ఎన్నికల సమితి సభ్యుల సంఖ్య బడ్జెట్‌లో వ్రాయబడిన చందాదారుల సంఖ్యపై ఆధారపడియున్నది.

**నిబంధన నం. (334):–** ఎన్నికల సమితి మూడు సం॥ల కొరకుండును. దీని సభ్యుల నిర్ణీత సంఖ్యను చందాదారుల సంఖ్యను బట్టి సరిచూసుకొను బాధ్యత స్థానిక జమాఅత్‌దే.

☼ ఎన్నికల సమితి సభ్యుల ఆమోదము సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ మాధ్యస్థముతో హుజూరె అన్వర్ సేవలో ప్రవేశపెట్టబడును. ఆమోదము తరువాతనే అమీర్ ఇతర పదవిదారుల ఎన్నిక ప్రక్రియ జరుగును.

**నిబంధన నం. (336):–** ఎన్నికల సమితి కార్యక్రమము (నివేదిక) ఎన్నికల సమితికి ఎన్నికైన సభ్యుల పట్టిక నజారత్ ఉల్యాకు ఆమోదము కొరకు పంపవలెను. దానిలో ఎన్నికల సమితి కొరకు ఎన్నికై హాజరైన సభ్యులందరి సంతకములు లేదా వేలి ముద్ర, వారి పూర్తి చిరునామా వ్రాసియుండుట తప్పనిసరి.

**నిబంధన నం. (337):–** ఈ ఉద్దేశము కొరకు నాజిర్ ఆలా తరపున ఒక ప్రతినిధిని నియమించని యెడల ఎన్నికల సమితికి అధ్యక్షున్ని, సభ్యులను హాజరైన ఎన్నికల సమితి అధికుల అభిప్రాయముతో ఎన్నుకొందురు.

**నిబంధన నం. (338):–** ఎన్నికల సమితిలోని ఒక సభ్యుడు మరణము, స్థాన బదిలి, వినతి లేదా మరేదేని కారణము

వలన ఈ సమితిలో సభ్యునిగా యుండనిచో దీని సమాచారము వెంటనే నాజిర్ ఆలాకు పంపుట అనివార్యము.

(నాజిర్ ఆలా అనుమతితో మరొక సభ్యున్ని ఎన్నుకొని ఆమోదము పొందవలెను)

**నిబంధన నం. (339):–** మొత్తం సభ్యుల సంఖ్యలోని సగం సభ్యులు వచ్చినచో ఎన్నికల సమితి సమావేశము నిర్వహించబడును.

**నిబంధన నం. (340):–** అమీర్ల ఎన్నికలలో ఈ క్రింది విషయములను ప్రత్యేకముగా గుర్తుంచుకోవలెను.

**(అ)** కనీసం నలుగురి పేర్లు సూచించవలెను.

**(ఆ)** రెండు పర్యాయములు వరుసగా ఎన్నికైన స్థానిక అమీర్ల పేర్లు మూడవ పర్యాయము కొరకు సూచించరాదు. (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉత్తరము WTT-1033/15-03-2017 ప్రకారము) **(నిబంధన నం. 308–A)**

**(ఇ)** ప్రతి సభ్యుడు (తప్పక) మూడు ఓట్లు వేయుటకు అర్హుడగును.

**(ఈ)** ప్రతి వ్యక్తి పొందిన ఓట్ల వివరములు పొందపరచవలెను.

**(ఉ)** ప్రతి ఒక్కరి బైఅత్ సం॥, విద్యార్హతలు, వయసు,

వృత్తి, జమాఅత్‌లో గత సేవలను వ్రాయవలెను.

**నిబంధన నం. (348):-** అమీర్లు, నాయిబ్ అమిర్ల ఎన్నిక లేదా నియామక ఆమోదము నజారత్ ఉల్యా (సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ ద్వారా) ఖలీఫతుల్ మసీహ్‌తో పొందును.

(అనగా ఎన్నికల సమితి ద్వారా ఎన్నికయ్యే అమీర్, నాయిబ్ అమీర్ ఆమోదము ఖలీఫతుల్ మసీహ్ తెలిపెదరు. మిగతా కార్యవర్గ సమావేశ పదవిదారుల ఆమోదము కేంద్ర ఎన్నికల సమితి ద్వారా పంపించబడును.

(ఇదే విధముగా జమాఅత్ సదర్లు, వారి కార్యవర్గ ఆమోదము కూడ కేంద్ర ఎన్నికల సమితి ద్వారా పంపించబడును.)

**నిబంధన నం. (352):-**ఎన్నికల పట్టికను కేంద్రమునకు పంపుచు ఎన్నికల నిబంధనల ప్రకారము ఎంత మంది సభ్యులు ఓటుకు అర్హత సాధించిరి, వారిలో ఎందరు సమావేశములో పాల్గొనిరో స్పష్టముగా వ్రాయవలెను.

**నిబంధన నం. (353):-** ఎన్నికల పట్టికపై సభాధ్యక్షుని తో పాటు సమావేశములో పాల్గొన్న ఇతరుల అనగా ఏదేని పదవికి సూచించకుండా యున్న వ్యక్తుల సంతకములు కూడ యుండవలెను.

**నిబంధన నం. (371):-** స్థానిక పదవిదారులు, అమీర్లు, స్థానిక అమీర్ ఖాదియాన్‌ను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఎప్పుడైనా

తను లేనప్పుడు నియమించినచో తమ తమ పరిధిలో సదర్ అన్జుమన్ అహ్మదియ్య నాజిర్ల సూచన, పర్యవేక్షణలో యుందురు. స్థానిక జమాఅత్ రికార్డులన్నిటిని పరిశీలించే, తనిఖీ చేసే అధికారము ప్రతి నాజిర్‌కు గలదు. అవసరమున్నచో ఎప్పుడైనా ఏదేని రికార్డును ఖాదియాన్ లేదా మరో చోట తెప్పించుకొని తనిఖీ చేసే అధికారము కూడ గలదు.

**నిబంధన నం. (373):–** స్థానిక జమాఅత్ సభ్యులు స్థానిక అమీర్ ఏదేని తీర్పును లేదా చర్యకు విరుద్ధముగా ఫిర్యాదు యున్నచో కేంద్రములో దరఖాస్తు చేసుకునే హక్కు గలదు. కేంద్ర తీర్పును స్థానిక అమీర్, స్థానిక జమాఅత్ పదవిదారులు తప్పక పాటించవలెను. స్థానిక అమీర్ తీర్పు లేదా ఆదేశమునకు వ్యతిరేకంగా కేంద్రములో ఫిర్యాదు చేయదలచినచో స్థానిక అమీర్ మాధ్యముతో పంపవలెను. స్థానిక అమీర్ ఇటువంటి ఫిర్యాదును ఏడు రోజుల లోపు తన అభిప్రయాముతో సహా కేంద్రమునకు పంపుటకు బాధ్యుడగును. ఫిర్యాదుపై తీర్పు జరగనంత వరకు ఆయా ఆదేశమును పాటించవలెను. కాని తుది తీర్పు వెలువడక ముందే ఆయా ఆదేశమును పాటించకుండా రద్దు చేసే హక్కు కేంద్రమునకు గలదు.

**నిబంధన నం. (374):–**

**(అ)** స్థానిక అమీర్ స్థానిక జమాఅత్‌నకు తుది అధికారి.

అందుకే అభిప్రాయ భేదము ఏర్పడినప్పుడు ఒక విషయమును జమాఅత్‌కు నిష్ప్రయోజన, నష్టపూరిత, శాంతి భద్రతలకు అంతరాయం కలిగించే విధముగా యున్నచో అధికుల అభిప్రాయమును రద్దు చేసే హక్కు అమీర్‌కు గలదు. కాని ఇటువంటి స్థితిలో జమాఅత్ ఆస్తి అయిన రిజిస్టరులో విభేదమునకు గల కారణాలను వ్రాయుట అమీర్ కర్తవ్యము. ఆయా కారణాలను రిజిస్టరులో వ్రాయుట జమాఅత్ ప్రయోజనమునకు విరుద్ధముగా భావించినచో ఆయా కారణాలను ప్రస్తావించుట కూడ జమాఅత్ ప్రయోజనమునకు విరుద్ధమై నందున నేను అధికుల అభిప్రాయమునకు వ్యతిరేకంగా తీర్మానించుచున్నాని వ్రాయవలెను.

**(ఆ)** ఈ రెండవ కారణము ఎదురైనచో తన విభేదమునకు కారణమైన కారణములను గోప్యముగా వ్రాసి కేంద్రమునకు తప్పక పంపవలెను. ఇటువంటి నివేదిక ఒక వారము లోపు కేంద్రమునకు పంపుట అనివార్యము. ఇటువంటి నివేదిక పంపినానని తన కార్యవర్గమునకు వ్రాతపూర్వకంగా సమాచారమందించుట అమీర్ కర్తవ్యము.

**నిబంధన నం. (376):-** కేంద్ర తీర్పుపై ఖలీఫతుల్ మసీహ్ సేవలో ఫిర్యాదు చేసే హక్కు ప్రతి స్థానిక లేదా వీధి లేదా జిల్లా లేదా ప్రాంతీయ లేదా రాష్ట్రీయ లేదా దేశ వ్యవస్థకు

గలదు.

**నిబంధన నం. (377):–** జమాఅత్‌పై సామూహికంగా ప్రభావము చూపగల విషయములలో స్థానిక ఉపశాఖలను ఆదేశించే అధికారము స్థానిక అమీర్/సదర్‌కు గలదు. కాని అది వ్రాతపూర్వకంగా యుండవలెను. ఆయా ఉపశాఖలు ఈ ఆదేశమును అసమంజసమైనదిగా భావించినచో తన కేంద్ర కార్యవర్గ మాధ్యమముతో సదర్ అన్జుమన్ అహ్మదియ్యాను సంప్రదించవచ్చును.

☼ ☼ ☼ ☼ ☼

# జమాఅత్ అమీర్ల, సదర్ల (అధ్యక్షుల) అధికారములు, బాధ్యతలు

జమాఅత్‌లో ప్రేమానురాగము, ఆప్యాయత, ఐక్యత, సోదరభావ వాతావరణమును స్థాపించవలెను. జమాఅత్ పనులను పర్యవేక్షించుట, మార్గదర్శనము చేయుట జమాఅత్ అమీర్/అధ్యక్షుని బాధ్యత. ప్రతి నెల ఒక సారి కార్యవర్గ సమావేశము ఏర్పరచి కార్యాచరణను పరిశీలించుట కూడ అమీర్!అధ్యక్షుని విధి. స్త్రీ, పురుషులు, బాలబాలికలను జమాఅత్‌లో మొత్తం సభ్యులు ఎందరు. వారిలో చందా ఎందరిచ్చుచున్నారు. ఎందరు ఇవ్వటం లేదు. ఆదాయము గల వారెందరు ఆదాయము లేని వారెందరు. ఎందరు నమాజ్ చదువుచున్నారు. జమాఅత్ వ్యవస్థతో ఎందరు ముడిపడియున్నారు. ఎవరైనా ఈ విషయములలో బలహీనులుగా యుండినచో వారిని గుర్తించి వారిని సంస్కరించుటకు ప్రయత్నించవలెను. ఇవన్నియు అమీర్/ అధ్యక్షుని విధిలో భాగమే. ఈ విషయములలో ఇతర పదవిదారులతో సహాయము పొందుట అనివార్యము. ఈ విషయములో ఈ క్రింది సూత్రములను దృష్టి

యందుంచుకోవలెను.

**(1) నిబంధన నం. 366:-**

ఖిలాఫత్ ప్రతినిధిగా తమ పరిధిలోని అహ్మదీ సభ్యుల ఆధ్యాత్మిక, ప్రవర్తనపర, ప్రచార, ఆర్థిక, సామాజిక, శారీరక అభివృద్ధి కొరకు సాధ్యమైనంత వరకు కృషి చేయుట, జమాఅత్ సుస్థిరత, ప్రగతి పట్ల ప్రతిపాదనలు ఆలోచించి వాటికి కార్యరూపం దాల్చుట అమీర్ లేదా సదర్, స్థానిక అమీర్ లేదా సదర్ కర్తవ్యము.

**(2) నిబంధన నం. 367:-**

అమీర్లు (లేదా సదర్) స్థానిక జమాఅత్‌లో అత్యంత బాధ్యులైనందున తమ పరిధిలో వారు పుణ్య ఆదర్శముగా నిలుచుటకు ప్రయత్నించుట అనివార్యము. తమ వ్యవహారమును సహానుభూతి, మర్యాదపూర్వక, నిజాయితిగా కొనసాగించినచో ప్రజల హృదయములలో స్వచ్ఛందంగా ప్రేమ, పూర్వక రీతిలో విధేయత ఏర్పడును. విభేదముల పరిస్థితిలో ఎవరి పక్షమున భావింపరాదు.

**(3) నిబంధన నం. 368:-**

ముఖ్యమైన అన్ని విషయములలో జమాఅత్ సభ్యుల అభిప్రాయము తీసుకొనుట స్థానిక అమీర్లు (లేదా సదర్)కు అనివార్యము. సాధారణముగా అధికుల అభిప్రాయమును వారు

గౌరవించవలెను. చిన్న చిన్న విభేదముల వలన అధికుల అభిప్రాయమునకు విరుద్ధముగా చర్యలు చేపట్టవద్దు. నిర్ణయము తీసుకునే సమయమున సాధ్యమైనంత వరకు ఏకాభిప్రాయము కుదిరే విధముగా వ్యవహరించుటకు అమీర్ లేదా సదర్ కృషి చేయవలెను.

## అమీర్, సదర్ అధికారము, స్థాయి గురించి వివరణ

**(4) నిబంధన నం. 369 : –** స్థానిక అమీర్ మరియు సదర్ అధికారములో ప్రాథమిక భేదమేమనగా స్థానిక అమీర్ స్థానిక జమాఅత్ నిర్ణయములకు కట్టుబడి వుండాల్సిన అవసరము లేదు. అనగా ప్రత్యేక పరిస్థితులలో సంస్థ ప్రయోజనము రీత్యా తమ కారణములను వ్రాసి స్థానిక జమాఅత్ నిర్ణయమును రద్దు చేయు అధికారము స్థానిక అమీర్‌కు గలదు. కాని సదర్ స్థానిక జమాఅత్ నిర్ణయములకు తప్పక కట్టుబడి యుండవలెను. కాని అమీర్, సదర్ ఇరువురు కేంద్ర అధికారుల సూచనలకు కట్టుబడి యుందురు.

**(5) నిబంధన నం. 370:–** స్థానిక కార్యవర్గమునకు శిక్ష విధించే అధికారము లేదు. కాని జమాఅత్ ఒక సభ్యుడు జమాఅత్ వ్యవస్థకు విరుద్ధముగా ఏదేని కార్యమునకు పాల్పడినచో సంస్కరణ

చర్య అధికారము స్థానిక కార్యవర్గమునకు గలదు. సంస్కరించు చర్యలో విఫలమైనచో కేంద్రమునకు నివేదిక పంపవలెను. ఖజా (న్యాయస్థాన) పరిధిలోని విషయముల పట్ల నిర్ణయము తీసుకునే అధికారము స్థానిక కార్యవర్గమునకు లేదు.

**(6) నిబంధన నం. 303:-** ఒక నాజిర్ (కేంద్ర కార్యదర్శి) ఏదేని జమాఅత్‌లో పర్యటించినప్పుడు ఖలీఫతుల్ మసీహ్ ప్రతినిధిగా సరియైన రీతిలో తగు ఏర్పాట్లు చేయుట స్థానిక జమాఅత్ కర్తవ్యము.

**(7) నిబంధన నం. 305:-** ఒక జమాఅత్‌లో ఏదేని శాఖకు పదవిదారులు ఎంపిక కాని పరిస్థితిలో ఆ శాఖకు అమీర్ / సదర్ బాధ్యుడగును.

☼☼☼☼☼

## జిల్లా అమీర్ల, వారి కార్యవర్గ ఎన్నికల నిబంధనలు, సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూచనలు, మార్గదర్శకములు

భారత దేశములో ఇంతకు ముందు రాష్ట్ర అమీర్ల వ్యవస్థ యుండెను. అనంతరం అది ప్రాంతీయ వ్యవస్థలో మారిపోయెను. 2013 వ సం॥ నుండి సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ జిల్లా వ్యవస్థ గూర్చి సూచించిరి. ఐదు లేదా అంత కంటే ఎక్కువ జమాఅత్‌లు యున్న జిల్లాలో జిల్లా అమీర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆమోదము తెలిపిరి.

ఇప్పుడు దైవానుగ్రహముతో (113) జిల్లా అమీర్లు నియమితులైరి.

జిల్లా అమీర్ల ఎన్నిక/ప్రత్యక్ష నియామకం గురించి నిబంధనలు, ఆదేశములను క్రింద వ్రాయుచున్నాము.

**నిబంధన నం. (296):-** ఒకటి కంటే ఎక్కువ ప్రాంతముల స్థానిక జమాఅత్‌లను కలుపుకొని స్థానిక లేదా జిల్లా లేదా ప్రాంతీయ లేదా రాష్ట్ర లేదా జాతీయ జమాఅత్‌ల వ్యవస్థను ఏర్పాటు చేయుటలో అభ్యంతరమేమి లేదు. ఈ స్థితిలో వాటిలోని

ప్రతి వ్యవస్థ తన కంటే పై వ్యవస్థకు కట్టుబడి యుండును. ఈ వ్యవస్థలన్నియు కేంద్ర వ్యవస్థకు కట్టుబడి యుండును.

**నిబంధన నం. (298):-** ప్రాంతీయ అమీర్ పరిధిని పరిస్థితులను బట్టి నాజిర్ ఆలా నిర్ణయించును. కనీసం ఐదు స్థానిక జమాఅత్‌లు యుండును.

**(సూచన)**. పైన సూచించిన విధముగా భారత దేశములో ఐదు లేదా అంత కంటే ఎక్కువ జమాఅత్‌లు యున్న జిల్లాలో జిల్లా అమీర్ ఏర్పాటును హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి.

## అమీర్ జిల్లా ఎన్నికల నిబంధనలు

**1.** జిల్లాలోని అన్ని జమాఅత్‌ల అమీర్లు, సదర్ల ద్వారా జిల్లా అమీర్ ఎంపికగును. ఆ జిల్లాలోని ఎవరేని ఒక సభ్యుని పేరు జిల్లా అమీర్ కొరకు సూచించవచ్చును. అతడు క్రమం తప్పకుండా చందాదారుడై యుండవలెను. బకాయాదారుడు కాకూడదు. అనగా నిబంధన (329) నియమములను పూర్తి చేయవలెను.

**2.** స్థానిక అమీర్/సదర్ తాను స్వయముగా ఎన్నికల సభకు హాజరు కావలెను. కాని అతని ప్రతినిధి ఎన్నికలలో పాల్గొను అనుమతి లేదు.

**3.** జిల్లా అమీర్ ఎంపిక కోరమ్ 1/2 శాతం కంటే తక్కువ

యుండకూడదు. అది మొదటి సభ కావచ్చు లేదా రెండవ సభ అయినా కావచ్చును. అనగా పది (10) జమాఅత్‌లు యున్నచో కనీసం ఐదు జమాఅత్‌ల అమీర్/సదర్‌లు ఎన్నికల సమయమున తప్పక హాజరు కావలెను.

**4.** జిల్లా అమీర్ కొరకు కనీసం 4 పేర్లు సూచించబడవలెను.

**5.** ప్రతి సభ్యుడు మూడు ఓట్లు వేయవలెను. ప్రతి సభ్యుడు మూడు పేర్లను సూచించవచ్చును లేదా బలపరచవచ్చును. (అనగా అవసరమున్నచో ఒక సభ్యుడు ఒకటి కంటే ఎక్కువ సభ్యుని పేర్లను సూచించవచ్చును. ఒకటి కంటే ఎక్కువ పేర్లను బలపరచవచ్చును)

**6.** సూచించబడిన ప్రతి వ్యక్తి పేరు, బైఅత్ చేసిన సం॥, విద్యార్హత, వయసు, వృత్తి, జమాఅత్‌లో చేసిన గత సేవలను వ్రాయవలెను.

**7.** జిల్లా అమీర్ పేరు ఎదుట పొందిన ఓట్ల సంఖ్య వ్రాయవలెను.

**8.** అమీర్ కొరకు పేరు సూచించే అవకాశము లేని వ్యక్తి జిల్లా అమీర్ ఎన్నికల సభకు అధ్యక్షత వహించును. లేదా మురబ్బీలు అధ్యక్షత వహించవచ్చును.

నాజిర్ ఆలా ఖాదియాన్ తరపున జిల్లా అమీర్ల ఎన్నికల కొరకు కేంద్రము నుండి ప్రతినిధులు నియమించబడవచ్చును. వారే తమ పర్యవేక్షణ, అధ్యక్షతలో ఎన్నికలు నిర్వహింతురు.

**9.** నాయిబ్ జిల్లా అమీర్ నియామకం గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఆదేశము ఇట్లు వచ్చినది. "భారత దేశములో జిల్లా అమీర్లు వున్న చోట్లలో పరిశీలించి వారికి ఒకరిని లేదా అవసరమున్నచో ఇద్దరిని నాయిబ్‌లను నియమించుటకు చర్యలు తీసుకొనవలెను."

(ఉత్తరము ద్వారా WTT-4856/14-06-2016)

**10.** జిల్లా అమీర్ల ఎన్నికల నివేదిక హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సేవలో పంపి ఆమోదము/ఆదేశము పొంది సమాచారము ఇవ్వబడును.

## జిల్లా కార్యవర్గ సమితి నిబంధనలు

**నిబంధన నం. (360):–** (అ): తన సహాయము కొరకు జిల్లా కార్యవర్గ సమితిని ఏర్పాటు చేసి, నజారత్ ఉల్యాతో ఆమోదము పొందు అధికారము జిల్లా అమీర్‌కు గలదు.

**(ఆ):** జిల్లా కార్యవర్గ సమితిలో జిల్లా నాయిబ్ అమీర్లు మరియు కేంద్ర శాఖల విధులను నిర్వహించుటకు వివిధ పదవిదారులను జిల్లా అమీర్ నియమించును. వారు జిల్లా కార్యదర్శులు అనబడుదురు.

ఇదే విధముగా జిల్లా నాజిమ్ అన్సారుల్లహ్, జిల్లా ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, జిల్లా మురబ్బి ఈ కార్యవర్గ సమితిలో సభ్యులుగా యుందురు.

**(ఇ):** జిల్లా అమీర్ తన కార్యవర్గ సమితి కొరకు నిబంధన 329 ప్రకారము ఓటు వేయగల, పదవి పొందు అర్హత గల సభ్యులను మాత్రమే నియమించుకోవచ్చును.

**ముఖ్యమైన సూచన**: ఇంతకు ముందు ప్రస్తావించినట్లు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఖాదియాన్‌లో ఒక “కేంద్ర ఎన్నికల సమితి”ని ఏర్పాటు చేసినారు. జిల్లా అమీర్ల తరపున కార్యవర్గ సమితి పేర్లు సూచించబడి పంపబడును. వారి గురించి నజారత్ బైతుల్ మాల్ ఆమద్, నజారత్ ఉమూరె ఆమ్మ తరపున క్లియరెన్స్ నివేదిక పొందిన తరువాత నజారత్ ఉల్యా “కేంద్ర ఎన్నికల సమితి” లో ప్రవేశ పెట్టును. ఆ కేంద్ర ఎన్నికల సమితియే జిల్లా కార్యవర్గ సమితిని ఆమోదించును.

☼ జిల్లా కార్యవర్గ సభ కొరకు (13) పదమూడు కార్యదర్శుల పేర్లు వివరంగా క్రింద పొందు పరచినాము.

జిల్లాలో జమాఅత్‌ల సంఖ్య పది (10) కంటే తక్కువ యున్నచో మొదటి ఐదు (5) పదవుల కొరకు అక్కడి పరిస్థితులను బట్టి మిగతా ఎనిమిదిలోని రెండు పదవుల కొరకు అనగా మొత్తం ఏడు (7) పదవుల కొరకు జిల్లా కార్యదర్శుల పేర్లను సూచించి పంపవలెను.

జిల్లాలో జమాఅత్‌ల సంఖ్య పది (10) కంటే ఎక్కువ

యున్నచో క్రింద పొందుపరచిన మొత్తం పదమూడు (13) పదవుల కొరకు జిల్లా కార్యదర్శుల పేర్లను సూచించి పంపవలెను.

ప్రతి పదవి కొరకు రెండు రెండు పేర్లను సూచించినచో బాగుండును. తద్వారా కేంద్ర ఎన్నికల సమితి పరిశీలించి ఒక పేరును ఆమోదించవచ్చును.

1. ఇస్లాహ్ వ ఇర్షాద్ జిల్లా కార్యదర్శి
2. దావతె ఇలల్లాహ్ జిల్లా కార్యదర్శి
3. తాలీముల్ ఖుర్ఆన్ మరియు వఖ్ఫె ఆర్జి జిల్లా కార్యదర్శి
4. ప్రచురణ, ఎమ్.టి.ఏ. జిల్లా కార్యదర్శి
5. ఆర్థిక జిల్లా కార్యదర్శి
6. విద్యా జిల్లా కార్యదర్శి
7. వఖ్ఫె నౌ జిల్లా కార్యదర్శి
8. ఉమూరె ఆమ్మ, ఖార్జ (బాహ్యాంతర వ్యవహారాల) జిల్లా కార్యదర్శి
9. వసాయ జిల్లా కార్యదర్శి
10. ఆస్థి పాస్తుల జిల్లా కార్యదర్శి
11. తహ్రీకె జదీద్ జిల్లా కార్యదర్శి
12. వఖ్ఫె జదీద్ జిల్లా కార్యదర్శి
13. వివాహ సంబంధముల జిల్లా కార్యదర్శి